
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 356 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 6-10-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## కాళేశ్వరం మరమ్మతులు త్వరగా చేపట్టండి

**- ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి జలాలు - నీటిపారుదల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**



**హైదరాబాద్, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను నిర్ణీత వ్యవధిలోగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం బ్యారేజీల పునాదుల కింద భారీగా ఇసుక మైనింగ్ జరిగిందని, నిర్మాణ సమయంలో డిజైన్‌కు విరుద్ధంగా సీకెంట్ పైల్స్‌ను వినియోగించారని, వీటి అమరిక సరిగ్గా లేనందువల్ల బ్యారేజీల పునాదులు దెబ్బతిన్నాయని అధికారులు సీఎంకు నివేదించారు. మూడు బ్యారేజీలను పునరుద్ధరించి, మళ్లీ వినియోగంలోకి తేవాలంటే విధిగా బ్యారేజీల ఎగువ (అప్‌స్ట్రీమ్), దిగువ (డౌన్ స్ట్రీమ్)లలో డయాఫ్రం వాల్ కట్టాల్సి ఉంటుందని తెలిపారు. దాంతో పాటు బ్యారేజీల గేట్ల నుంచి విడుదలయ్యే వరద ప్రవాహ ఉధృతిని తట్టుకోవడానికి వీలుగా నీళ్లు పడే ప్రదేశం (స్టిల్లింగ్ బేసిన్)ను కూడా విస్తరించాల్సి ఉంటుందని వివరించారు. 2019లో బ్యారేజీల నిర్మాణం పూర్తి కాగా... ఆ తర్వాత ఏటా వరదలకు గేట్లు ఎత్తినప్పుడు డౌన్‌స్ట్రీమ్‌లోని రక్షణ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయని, టెయిల్‌పాండ్ ఉంటే బ్యారేజీల గేట్ల నుంచి వరదలోని శక్తిని నిర్వీర్యం చేసే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అధికారుల వివరణ విన్న సీఎం.. బ్యారేజీల మరమ్మతుల డిజైన్‌లకు తుదిరూపు ఇచ్చి... కేంద్ర జల

2లో




**- హద్దులు దాటితే మన నోరు కట్టలు తెగుతుంది: పవన్ కల్యాణ్ - కూటమి ప్రభుత్వం ఉన్నది ఓట్ల కోసం కాదు.. ప్రజల బాగు కోసం! - గొడవలు, కొట్లాటలు, గొడ్డలిపోట్లు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్దాం - 'జలధార' తో పులివెందులకూ స్వచ్ఛ మైన నీరు: డిప్యూటీ సీఎం**

**కడప, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** 'ఎన్నికల సమయంలో నా స్పీచ్‌లు వేరేలా ఉంటాయి.. యుద్ధం వచ్చినప్పుడే కదా మాట్లాడతాం. హద్దులు దాటినప్పుడు కదా.. మన నోరు, మన గొంతు కట్టలు తెగుతుంది. అలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు నేనెలా మాట్లాడతానో మీకు తెలుసు! అయితే ఇది శాంతి సమయం.. ప్రజల అభివృద్ధి చూడాల్సిన సమయం. రాయలసీమ అభివృద్ధికి కావలసినట్లుగా మాట్లాడుతున్నాను. గొడవలు, కొట్లాటలు లేకుండా, గొడ్డలిపోట్లు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్దాం' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపిచ్చారు. ఓట్ల కోసం కాదు.. ప్రజల బాగు కోసం, సంతోషం కోసం, భావితరాల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సోమవారం ప్రొద్దుటూరులో జలజీవన్ మిషన్‌లో భాగంగా

4లో

## పోలవరం ఐకానిక్ బ్రిడ్జ్‌కు రూ.2300 కోట్లివ్వండి!

**- కేంద్రాన్ని కోరనున్న సీఎం చంద్రబాబు - ఎల్లుండి ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ**



**అమరావతి, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేను జాతీయ రహదారికి అనుసంధానిస్తూ నిర్మించే 'ఐకానిక్ బ్రిడ్జ్' నిర్మాణానికి రూ.2,300 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరనున్నారు. బుధవారం ఆయన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ఢిల్లీ వెళ్తున్నారు. గురువారం ప్రధాని మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉంది. అదేరోజు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలుస్తారు. ఈ సందర్భంగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కోరతారు. పోలవరం నిర్మాణంలో స్పిల్‌వేపై బ్రిడ్జి నిర్మాణం ప్రస్తావన ఉన్నప్పటికీ.. దీనిపై ఇప్పటిదాకా కేంద్ర జలశక్తి శాఖతో రాష్ట్రప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపలేదు. తొలిసారిగా సీఎం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్ర జలశక్తి మంత్రి వద్ద ప్రస్తావించనున్నారు. రాష్ట్ర జీవనాడి, ప్రజల దశాబ్దాల కల పోలవరం తొలి దశ పనులను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించిన సంగతి తెలిసిందే. మొదటి దశలో 41.15 మీటర్ల కాంటూరులో పనులు పూర్తి చేస్తున్నందున.. రెండో దశలో 45.72 మీటర్ల కాంటూరులో 194.60

3లో

## ఎలివేటెడ్ కారిడార్‌తో రూ.1,200 కోట్లు ఆదా

**- కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే సక్సెస్‌తో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల రద్దు.. - ప్రతిపాదిత మార్గాన్ని పరిశీలించిన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్**



**హైదరాబాద్, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** కేబీఆర్ పార్క్ చుట్టూ జంక్షన్లలో వంతెనలు, అండర్‌పాసుల రద్దు.. ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ఖర్చు పోనూ మొత్తం రూ.1,200 కోట్ల ప్రజాధనం ఆదా అవుతోందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. సోమవారం జూబ్లీ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ ప్రవేశ ద్వారం, పంజాగుట్ట మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. అనంతరం కర్ణన్ మాట్లాడుతూ.. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే ట్రాఫిక్ విధానం విజయవంతం కావడంతో ప్రారంభించిన ప్రాజెక్టులను పునఃసమీక్షించి రద్దు చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలోనే పంజాగుట్ట ఎన్‌ఎ?ఫసీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ చౌరస్తా వరకు 4.3 కిలోమీటర్ల మేర రూ.1090 కోట్లతో ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన తెరపైకి వచ్చిందన్నారు. ఎలివేటెడ్ కారిడార్‌తో ప్రధాన మార్గంలోని 5 జంక్షన్లలో సిగ్నల్ చిక్కులు లేకుండా ప్రయాణించే అవకాశముంటుందని పేర్కొన్నారు.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను



అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.
9948222240

# పద్మ విభూషణ్ కు తుది వీడ్కోలు



సుప్రసిద్ధ శాస్త్రవేత్త, విద్యావేత్త పరిపాలనాదక్షుడు పద్మవిభూషణ్ ప్రొఫెసర్ రామారావుకు అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు. శనివారం రాత్రి కన్ను మూసిన అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ప్రొఫెసర్ పల్లె రామారావు (89) అంత్యక్రియలు పలువురు ప్రముఖుల కన్నీటి వీడ్కోలు మధ్య జూబ్లీ హిల్స్ మహాప్రస్థానంలోని విద్యుత్ శ్మశాన వాటికలో సోమవారం మధ్యాహ్నం జరిగాయి. తెలుగు మాధ్యమంలో కర్నూలు మునిసిపల్ హైస్కూలులో ప్రాథమిక విద్యను అభ్యసించిన రామారావు భారత దేశ అత్యుత్తమ శాస్త్రవేత్తల్లో ఒకరిగా, మెటలర్జీ విభాగం, అణు భౌతిక శాస్త్రం లోను విశేష కృషి చేసి అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శాస్త్రవేత్తగా పరిణామం చెంది బహుముఖ రంగాల్లో చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (బెంగళూరు), బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలలో ఆచార్యునిగా బోధించిన పిమ్మట హైదరాబాదు లోని డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ (డిఎంఆర్ఎల్) డైరెక్టర్ గా, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ కార్యదర్శిగా, ఓషన్ డెవలప్మెంట్ కార్యదర్శిగా, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఏఈఆర్ బీ) చైర్మన్ గా, హెచ్ సీయూ వైస్ ఛాన్సలర్ గా, ఏఆర్ సీఐ చైర్మన్ గా, డిఆర్ డిఓ, ఇస్రో డిస్టింగ్విష్డ్ సైంటిస్ట్, ప్రొఫెసర్ మొదలైన అనేక బాధ్యతల్లో రామారావు అందించిన సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు.

భారత దేశపు అత్యంత విశిష్ట శాస్త్రవేత్త, సైన్స్ పాలసీ సలహాదారు, ఉత్తమ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్లలో ఒకరైన డాక్టర్ రామారావు మృతికి సీసీజీజీఓఓ జాతీయ చైర్మన్ వి. కృష్ణ మోహన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రామారావు స్వదేశీ సాంకేతిక నైపుణ్యంతో తిరుచునాపల్లిలోని ఆర్డినెన్సు కర్మాగారం హెవీ అల్లోయ్ పెనిట్రేటర్ ప్లాంట్ ప్రారంభంలోనూ, హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ అడ్వాన్స్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్ (ఏఆర్ సిఐ), నాన్ -ఫెర్రస్ మెటీరియల్ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ (ఎన్ఎఫ్ టీడీసీ), చెన్నై లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, కల్పక్కం లోని సేఫ్టీ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్, ఢిల్లీ లోని టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు (టిడిబి) మొదలైన సంస్థలను నెలకొల్పి వాటి అభివృద్ధికి పాటుబడ్డారని వి. కృష్ణ మోహన్ కొనియాడారు.

ప్రముఖ శాస్త్రవేత్త, విద్యావేత్త, పరిపాలనాదక్షుడైన రామారావు మరణంతో జన విజ్ఞాన వేదిక మార్గదర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఆయన 6 మే1990 న వరంగల్ లో ప్రారంభించిన "విద్యార్థి చెకుముకి" మాసపత్రిక ఇప్పుడు అత్యధిక సర్కులేషన్ గల ద్విభాషా మాస పత్రికగా నిరంతరాయంగా కొనసాగుతుందని, మే 2015 లో ఎన్ జీఆర్ఐ లో జరిగిన చెకుముకి స్వర్ణోత్సవాల్లో కూడా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారని ప్రొఫెసర్ ఏ.రామచంద్రయ్య శ్రద్ధాంజలి ఘటించారు. సుప్రసిద్ధ శాస్త్రవేత్త రామారావు మరణం విద్యా, శాస్త్ర, సాంకేతిక రంగాలకు తీరని లోటని ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ (ఏఐపీఎస్ఎన్) తన సంతాప సందేశంలో పేర్కొన్నది. జాతీయంగా, అంతర్జాతీయంగా పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు.

వి.కృష్ణ మోహన్, జాతీయ చైర్మన్,
కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ (సీసీజీజీఓఓ) హైదరాబాద్
kmdrdo@gmail.com డి.ఎం.ఆర్.ఎల్
(M) 9440668281/ 9182189533

# గడ్డం వెంకటస్వామి గారి 97వ జయంతి





హైదరాబాద్, అక్టోబర్ 5 (వన్‌నేషన్): 05/10/2026 నాడు కాక గడ్డం వెంకటస్వామి గారి 97వ జయంతి సందర్భంగా ఈరోజు జరిగిన ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వెంకట వివేక్ స్వామి గారు మరియు పొన్నం ప్రభాకర్ గారు మంత్రి వర్యులు మహమ్మద్ అజారుద్దీన్ గారు మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు మాజీ పీసీసీ ప్రెసిడెంట్ కేశవరావు గారు మాజీ మంత్రులు శ్రీ జానా రెడ్డి గారు గడ్డం వినోద్ గారు మరియు శ్రీ అంజన్ కుమార్ యాదవ్ గారు మరియు ముఖ్య నేతలు ఈరోజు రవీంద్ర భారతి లో జరిగిన ఘనంగా జరిగిన కార్యక్రమంలో మరియు ట్యాంక్ బండి పై కాక విగ్రహానికి పూలను మాలలు వేసి కాకా శ్రీ వెంకట స్వామి గారిని గుర్తు చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఖమ్మం 57వ డివిజన్ నుండి రఫీదా ముస్తఫా మాజీ కార్పొరేటర్ మరియు ఎండి జమీల్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుడు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్‌పల్లి ప్రతినిధి, అక్టోబర్ 5 (వన్‌నేషన్): మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు.. అందుకే అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పించాలి

## - ఓబీసీ ఆత్మీయ సమ్మేళనంలో నేషనల్ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్



హైదరాబాద్, అక్టోబర్ 5 (వన్‌నేషన్): బీసీలకు శాసన మండలి ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని నేషనల్ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ కోఆర్డినేషన్ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు.

నేషనల్ బీసీ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్దాలుగా బలహీన వర్గాలు సామాజిక, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రత్యేకంగా మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి కేటాయించే అంశాన్ని కూడా రాజకీయ పార్టీలు పరిశీలించాలని దుండ్ర కుమారస్వామి కోరారు.

ఎన్నికల సమయంలో బీసీ, ఎస్సీ వర్గాల మద్దతు కోరడమే కాకుండా, శాసన నిర్ణయాలు తీసుకునే వేదికల్లోనూ ఆయా వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు.

"ప్రాతినిధ్యం కేవలం రాజకీయ అవకాశం కాదు.. అది సామాజిక న్యాయానికి కొలమానం" అని దుండ్ర కుమారస్వామి పేర్కొన్నారు. వివిధ సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశంపై విస్తృతంగా చర్చించి, చారిత్రాత్మకంగా వెనుకబడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని రాజకీయ పార్టీలను కోరారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, నేషనల్ బీసీ దళ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలో బర్రెల బెడద.. చిన్నారుల ఆరోగ్యానికి ముప్పు!

## - ఇళ్ల మధ్య పేడ కుప్పలు.. దోమలు, ఈగలతో బస్తీవాసుల అవస్థలు - రోడ్డుపైనే బర్రెల కట్టివేత.. వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు



కూకట్‌పల్లి ప్రతినిధి, అక్టోబర్ 5 (వన్‌నేషన్): కూకట్పల్లి విలేజ్‌లోని శ్రీ సీతారామచంద్ర దేవస్థానం (రామాలయం) వెనుక బస్తీలో బర్రెల పెంపకం కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నంబర్ 5-2-54లో బర్రెలను కట్టివేయడంతో వాటి పేడ, వ్యర్థాల కారణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

బస్తీలోని ప్రజలు ఇంట్లో బర్రెలను పెట్టుకోవద్దని



పలుమార్లు కోరినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా బర్రెలను రోడ్డుపైనే కట్టివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, రహదారి వినియోగానికి ఆటంకం కలుగుతోందని ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రత కారణంగా మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై కూడా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఈ సమస్యపై బస్తీవాసి నోముల అనిల్ గౌడ్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు సంఖ్య 510266186709గా పేర్కొన్నారు. బస్తీలో బర్రెలను తొలగించి, రహదారిపై ఆక్రమణను తొలగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. సంబంధిత జీహెచ్ఎంసీ వెటర్నరీ అధికారి డా. దీపాంకర్ పాల్ దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు.

# కాళేశ్వరం మరమ్మతులు త్వరగా చేపట్టండి

(1వ పేజీ తరువాయి)

సంఘం (సీడబ్ల్యూసీ)లోని ఓవర్ సైట్ కమిటీ మధింపు అనంతరం పనులు ప్రారంభించాలని ఆదేశించారు. బ్యారేజీల ఎగువ, దిగువ భాగంలో డయాఫ్రం వాల్‌లు నిర్మించాలని, స్టిల్లింగ్ బేసిన్‌ను కూడా పెంచాలని సూచించారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్)పై కూడా సమావేశంలో చర్చ జరిగింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీలపై సీడబ్ల్యూసీ అధికారులతో సమావేశం అనంతరం.. వారు కోరిన కీలక వివరాలన్నీ సీడబ్ల్యూసీకి, మహారాష్ట్ర అధికారులకు పంపించినట్లు అధికారులు తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ పథకం డీపీఆర్‌ను కేంద్రానికి సమర్పించినప్పుడే ఈ విషయాన్ని పొందుపరచడం జరిగిందన్నారు.

పాలమూరు-రంగారెడ్డి పథకం పరిధిలో అవసరాలు తీర్చుతూనే డిండికినీటిని తరలించాలని ఆదేశించారు. డిండిలో కెనాల్, ఇతర కాంపోనెంట్లు కొలిక్కి వచ్చినప్పటికీ హెడ్ రెగ్యులేటరీ విషయంలో సందిగ్ధత ఉందని అధికారులు చెప్పగా.. ఏదుల నుంచే డిండికి నీటిని తరలించాలని సీఎం స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమం.. ప్రజాసేవే ధ్యేయం

**- దోస్తానా మ్యూచువల్ ట్రస్ట్ ఫౌండర్ అజాం హుస్సేన్ - జర్నలిస్టుల హక్కులు, భద్రత కోసం కృషి: TCEMA అధ్యక్షుడు రహమత్**




**కూకట్‌పల్లి ప్రతినిధి, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి, సమాజ సేవలో భాగస్వాములు కావడమే దోస్తానా ఫౌండేషన్, TCEMA జర్నలిస్టుల బృందం ప్రధాన లక్ష్యమని దోస్తానా మ్యూచువల్ ట్రస్ట్ ఫౌండర్ అజాం హుస్సేన్, ఎజజుహీూ అధ్యక్షుడు రహమత్ తెలిపారు.

కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లోని ప్రెస్ కార్యాలయంలో సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ బాషా ఆధ్వర్యంలో దోస్తానా ఫౌండేషన్, ఎజజుహీూ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజాం హుస్సేన్ మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు అండగా నిలవడంతో పాటు సమాజంలో ఐక్యత, మానవత్వం, సేవాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు చెప్పారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. దోస్తానా ఫౌండేషన్‌లో ఆసక్తి ఉన్న ఎవరైనా సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. TCEMA అధ్యక్షుడు రహమత్ మాట్లాడుతూ.. జర్నలిజం కేవలం వార్తలను ప్రజలకు చేరవేయడం మాత్రమే కాదని, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించడం కూడా జర్నలిస్టుల సామాజిక బాధ్యతలో భాగమన్నారు. జర్నలిస్టుల హక్కులు, భద్రత, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి సంబంధిత నిపుణుల సహకారం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. సంస్థలో సభ్యత్వ నమోదు, బాధ్యతల కేటాయింపు, కార్యక్రమాల నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటిస్తామని పేర్కొన్నారు. "మన ఐక్యతే మన బలం.. మన సేవే మన లక్ష్యం.. ప్రజా సంక్షేమమే మన ధ్యేయం" అనే నినాదంతో ముందుకు సాగుతామని అన్నారు. సభ్యత్వం పొందిన వారికి గుర్తింపు కార్డు అందించడంతో పాటు, ఆ కార్డు ద్వారా మైత్రి హాస్పిటల్, ఐరిస్ దయాగ్నస్టిక్స్‌లో ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి, పరిసర ప్రాంతాల్లో ఎజజుహీూ, దోస్తానా ఫౌండేషన్ ఇన్‌చార్జిగా బాషాను నియమించినట్లు వెల్లడించారు.

కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కూకట్‌పల్లి జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దోస్తానా మ్యూచువల్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్, ఆసిఫ్, ముజీబ్, ఎజాజ్, నజీర్, కూకట్‌పల్లి సీనియర్ నాయకులు జీఎల్ఎన్ రెడ్డి, హబీబ్, యాసిన్, తులసి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆర్కే చౌదరి, సీనియర్ విలేకరులు నూతనపాటి శ్రీను, నజీర్, నరసింహ, క్రాంతి కుమార్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఇదే వార్తకు కావాలంటే 3--5 హాట్ హెడ్‌లైన్స్ లేదా చాలా సంక్షిప్తమైన 10--12 లైన్ల పత్రికా వెర్షన్ కూడా తయారు చేయగలను.

## ఎంపీ వద్దిరాజు మంజూరు చేసిన నిధులతో

# ఈద్గా-కబ్రస్థాన్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కొత్తగూడెం, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మంజూరు చేసిన 5 లక్షల రూపాయల నిధులతో కొత్తగూడెం నగరం రామవరంలోని ఈద్గా-కబ్రస్థాన్ నందు 70 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్రకు ఈద్గా--కబ్రస్థాన్ సదర్ కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. లిఈ కార్యక్రమంలో ఈద్గా--కబ్రస్థాన్ సదర్ ఫహీమ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షమ్మీ వైస్ ప్రెసిడెంట్ ఖయ్యూం ఈద్గా--కబ్రస్థాన్ కమిటీ సభ్యులు ఖాసీం కురేషి , గౌస్, అంకుష్, ఉస్మాన్ , జలీల్, మజీద్, యకూబ్, ముస్లిం మైనారిటీ పెద్దలు జాకీర్, నజీర్, ముజాహీద్ తదితరులు పాల్గొన్నారు



ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, మాజీ సర్పంచ్ నాగేష్, అనుదీప్, అక్బర్, కాంట్రాక్టర్ షరీఫ్ తదితరులు హాజరయ్యారు



**హైదరాబాద్, అక్టోబర్ 5 (వన్‌నేషన్): సాయి దుర్గ నగర్ ఫేస్2 కాలనీ గణపతిని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు N.రామచందర్ రావు గారితో కలిసి ఆదివారం రోజు దర్శించుకోవడం జరిగింది**

# రూ.2300 కోట్లివ్వండి!

**(1వ పేజీ తరువాయి)**

టీఎంసీల మేర గోదావరి జలాలను నిల్వ చేసే దిశగా పనులు చేపట్టేందుకు అనుమతులివ్వాలని కూడా జలశక్తి మంత్రిని సీఎం కోరతారు. భూసేకరణ, సహాయ పునరావాసానికి రూ.33 వేల కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థిస్తారు. కాగా.. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న చింతలపూడి ఎత్తిపోతల పథకానికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ నుంచి ఆమోదం రావడంతో పాటు.. ఈ అనుమతులపై రాష్ట్రప్రభుత్వ పరిధిలోనే నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేసినందుకు పాటిల్‌కు చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేస్తారు.

# బడంగ్‌పేట్ GHMC సర్కిల్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం

**బడంగ్‌పేట్, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** 06.10.2026 మంగళవారం ఉదయం 8.00 గం లకు నిరసన కార్యక్రమము భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ జీహెచ్ఎంసి సర్కిల్ 57. నాదర్ గుల్ డివిజన్, 58. ప్రశాంతి హిల్స్ డివిజన్, 59. జిల్లెలగూడ డివిజన్, 60. మీర్ పేట్ డివిజన్, 61. బడంగ్ పేట్ డివిజన్, 62. బాలాపూర్ డివిజన్లలో.. ఏదైతే మనకు ఉన్న ప్రధాన సమస్యలు రహదారులు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ కరెంటు సమస్యలు మరియు చెరువులల్ల దగ్గర గుర్రపుడెక్క తీయకపోవడం ప్రజల సమస్యలపై బడంగ్‌పేట్ సర్కిల్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం కలదు కావున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు డివిజన్ నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మరియు వివిధ కాలనీ అసోసియేషన్ కాలనీల అధ్యక్షులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు పూర్తి చేసే విధంగా డిప్యూటీ కమిషనర్ గారిని మరియు అధికార పార్టీ ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు గౌరవ శ్రీ అందెల శ్రీరాములు యాదవ్ గారు పాల్గొంటారు .. కావున ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 8.00 గంటల వరకు అక్కడికి చేరుకోగలరని మనవి.

**జైశ్రీరామ్.. భారత్ మాతాకీ జై..**
**మంజుల రాణి , బీజేపీ లీడర్ 57డివిజన్**

# విలేఖరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి: ఎ పి డ బల్యూ జేయఫ్..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** మూడవ తేదీన రాత్రి కోడుమూరు లో ఏపీడబల్యూ జేఎఫ్ తాలూకా అధ్యక్షులు ఎన్ టి వి విలేఖరి రఘు పై గుర్తు తెలియని దుండగులు దాడీ చేశారు. దాడిని ఖండిస్తూ యెమ్మిగనూరు ఏపీడబల్యూ జేయఫ్ జర్నలిస్ట్ యూనియన్ విలేఖరులు ధర్నా నిర్వహించి విలేఖరి రఘు పై దాడీ చేసిన వారిని పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో స్వేచ్ఛ విలేఖరులకు ఎక్కడుందని రాష్ట్రాము లో ఎక్కడ చుసిన విలేఖరుల పై దాడులు జరుగుతున్నాయని ప్రజలకు ప్రభుత్వలకు వారధిగా ఉండే జర్నలిస్టులకు భద్రత కరువైందని ప్రభుత్వం పోలీస్ వారికీ ఆదేశించి వెంటనే దుండగుల పై చర్య తీసుకుని శిక్ష పడేలా ఆదేశించాలని ఇటువంటి ఘటనలు పునరావృత్తము కాకుండా విలేఖరులకు భద్రత కలిపించే విధంగా ప్రభుత్వం ఒక జిఓ ను విడుదల చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్య వర్గ సభ్యులు రాజేష్ గౌరవ అధ్యక్షులు దేవేంద్ర మూర్తి తాలూకా అధ్యక్షులు షబ్బీర్,ఉపాధ్యాక్షులు ఖలీల్,శంకర్,వెంకటేష్ ట్రెజరర్ ఖాదర్ బేగ్,సహకార కార్య దర్శి పులి సునీల్ కుమార్,సభ్యులు పార్థు రాజు విజయ్ ఉస్మాన్ ప్రసాద్,సురేంద్ర ఇలియాస్ మురళి రమేష్,మోష, తదితర విలేఖరులు పాల్గొన్నారు.




# పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి ప్రతినిధి, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** అల్లాపూర్ డివిజన్‌లోని సున్నం చెరువు ప్రాంతాన్ని సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సొసైటీ, పర్వతనగర్ ప్రాంతాల నుంచి వస్తున్న సీవరేజీ లైన్ సమస్యపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సీవరేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అలాగే వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే.. ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. అనంతరం గాయత్రినగర్‌లో రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, ఐలయ్య, తిరుపతి, బాబా, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వాటర్ బోర్డ్ DGM త్రినాథరావు కి బాధితుల తరపున వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు



**కూకట్‌పల్లి ప్రతినిధి, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** కూకట్పల్లి నియోజకవర్గం 4 వ ఫేస్ కాలనీలోని ఎల్.ఐ.జి ఫ్లాట్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు మరియు కలుషిత మంచినీటి సమస్యల పరిష్కారం నిమిత్తం, ఈరోజు వాటర్ బోర్డ్ DGM త్రినాథరావు కి బాధితుల తరపున వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర అడ్వకేట్. వెంటనే త్రినాథ రావు గారు స్పందించి వారి యొక్క సిబ్బందిని సమస్య ఉన్న ప్రాంతానికి పంపించి సమస్య పరిశీలించి,సమస్యలను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. మన కాలనీ అభివృద్ధికి మరియు సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరం అని జనసేన నాయకులు అన్నారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజీలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి




**ఎల్బీనగర్ ప్రతినిధి, వన్ నేషన్, అక్టోబర్ 05:** ఆదిత్య డిగ్రీ కాలేజీ, ఎల్‌బీనగర్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఎస్ఐ రవికుమార్, పర్వతిరెడ్డి, ట్రాఫిక్ కానిస్టేబుల్ నరసింహులు పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్యమైన విషయాలను తెలుసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆర్. నాగేంద్రబాబు ట్రాఫిక్ పోలీసు అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కాలేజీ ఎల్‌బీనగర్, వైస్ ప్రిన్సిపల్ అమర్‌నాథ్, ఎన్ఎస్ఎస్ పీవో కావ్యశ్రీ, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విష్ణుపురి ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడిగా పాండుగౌడ్ ఘనవిజయం...

## మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్‌గౌడ్ శుభా కాంక్షలు...



**మేడ్చల్, మేడిపల్లి/అక్టోబర్ 05/వన్ నేషన్ :** మేడిపల్లి పరిధిలోని విష్ణు పురి ఎన్‌క్లేవ్‌లో ఆదివారం అత్యంత ప్రశాంత వాతావర ణంలో కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహిం చారు. ఈ ఎన్నికల్లో కాలనీ అధ్యక్ష పదవికి జరిగిన హోరా హోరీ పోరులో పాండుగౌడ్ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి రాజశేఖర్‌రెడ్డిపై 22 ఓట్ల మెజార్టీతో పాండుగౌడ్ విజయం సాధించినట్లు ఎన్నికల నిర్వాహకులు వెల్లడించారు. గెలుపు అనంతరం కాలనీ వాసులు, నాయకులు పాండుగౌడ్‌కు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందు కు మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి స్వయంగా విచ్చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్‌గౌడ్, కాలనీ మాజీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, నరసిం హ, కిరణ్,రాజేందర్,రామ్మో హన్‌తో పాటు భారీ సంఖ్య లో కాలనీ వాసులు పాల్గొ న్నారు. ఎన్నికలను ఎలాం టి ఉద్రిక్తతలు లేకుండా అత్యంత ప్రశాంతంగా ముగించేలా సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# టీఎం డబ్ల్యూ(A) INTUC బలపరిచిన TWU, SWF యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం



**కూకట్‌పల్లి ప్రతినిధి, అక్టోబర్ 5 (వన్‌నేషన్):** టీఎం డబ్ల్యూ(A) INTUC బలపరిచిన TWU, SWF యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్-ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై కార్మికులు, యూనియన్ నాయకులు మరియు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

బండి రమేష్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం మరియు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, టి డబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్లను మరింత బలోపేతం చేసి కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న యూనియన్ నాయకత్వాన్ని అభినందించిన బండి రమేష్, రాబోయే యూనియన్ ఎన్నికల సన్నాహాల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్టోల్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ డైరెక్టర్ పుష్ప రెడ్డి, డీసీసీ వైస్-ప్రెసిడెంట్ రాఘవేంద్రరావు, టిఎండబ్ల్యూ వ్యవస్థాపకులు ఈ. ఆస్వాదమరెడ్డి, టి డబ్ల్యూ యు అధ్యక్షులు మొగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళు ,, బస్ డిపో పర్సన్స్ యూనియన్ నాయకులు, బస్ డిపో నాయకులు, కార్మికులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా “స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో” ప్రారంభోత్సవం

## యువత ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: ప్రముఖుల పిలుపు




**మేడ్చల్, మేడిపల్లి / అక్టోబర్ 05 / వన్ నేషన్:** మల్కాజ్‌గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్, పీర్జాది గూడ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ‘స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో’ బ్రాంచ్-7 ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథు లుగా విచ్చేసి ఈ ఫిట్‌నెస్ స్టూడియోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

### వివిధ ప్రాంతాల్లో విస్తరిస్తున్న స్టార్ ఫిట్‌నెస్

ఫిట్‌నెస్ ప్రియులకు అత్యుత్తమ సేవలను అందిస్తున్న ‘స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో’ బ్రాంచ్‌లు ఇప్పటికే పలు ప్రాంతాల్లో విజయవంతంగా కొనసాగుతున్నాయి. బోడు ప్పల్‌లో రెండు బ్రాంచ్‌లతో పాటు కర్మాన్‌ఘట్, వనస్థ లిపురం, మేడిపల్లి, జూబ్లీ హిల్స్ ప్రాంతాలలో ఇప్పటికే స్టూడియోలు నిర్వహిస్తుండ గా.. తాజాగా పీర్జాదిగూడ లో తమ ఏడవ బ్రాంచ్‌ను నూతనంగా ప్రారంభించడం విశేషం.

### ప్రముఖుల సందడి - ప్రత్యేక ఆకర్షణ

ఈ ప్రారంభోత్సవ వేడుకకు పలువురు ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు. మాజీ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి, రాజకీయ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, ప్రముఖ తెలుగు నటి, యాంకర్ మరియు రాజకీయ నాయకురాలు శ్యామల తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జిమ్ నిర్వహణను, అక్కడ ఏర్పాటు చేసిన అత్యాధునిక ఫిట్‌నెస్ పరికరాలను పరిశీలించారు.

### ఆరోగ్యమే మహాభాగ్యం:

యువత ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. నిత్యం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మెరుగైన ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ మరియు మేడిపల్లి డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్, తుంగతుర్తి రవి పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తవిటి ప్రశాంత్, స్పోక్స్ పర్సన్ వెంకటేష్ గౌడ్, స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో నిర్వాహకులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యుద్ధం వచ్చినప్పుడే మాట్లాడతాం!

(1వ పేజీ తరువాయి)

‘అమరజీవి జలధార’ పనులకు శ్రీకారం చుట్టిన ఆయన.. సభలో మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రూ.30,156 కోట్ల నిధులతో 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో దీనిని అమలు చేస్తున్నామని తెలిపారు. 50,317 పనుల ద్వారా 24,601 జనావాసాల్లో 61.60 లక్షల కొళాయిల సామర్థ్యం వాటిని స్థిరీకరించడంతో పాటు మరో 27.36 లక్షల కొత్త కొళాయి కనెక్షన్లను అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న ఉన్నత లక్ష్యంతో ప్రధాని మోదీ ప్రారంభించిన ‘హర్ ఘర్ జల జీవన్ మిషన్’కు నాటి వైసీపీ ప్రభుత్వం తగిన ప్రాధాన్యమివ్వలేదు. ప్రధాని చెప్పినా వినలేదు. ఆంధ్ర రాష్ట్రం 1953లో ఏర్పడినప్పటి నుంచి 2024 వరకు రాష్ట్రంలో ప్రతిరోజూ 816 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, 1072 ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు (ఓహెచ్‌బీఆర్)/గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(జీఎల్‌బీఆర్)లు, 28,086 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 1.18 లక్షల కిలోమీటర్ల పైప్‌లైన్లు ఉన్నాయి.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**